



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక


గురువారం,
డిసెంబరు 25, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## అరుణాచల్‌ప్రదేశ్‌పై చైనా కన్ను..

తన ప్రధాన ఆసక్తుల్లో ఒకటిగా ఎర్కొన్న డ్రాగన్ కంట్రీ..

యూఎస్ నివేదికలో కీలక విషయాలు..





## ముఖ్యమంత్రి మార్పా, ఈ ప్రచారం ఎందుకు జరుగుతోంది?

ముఖ్యమంత్రి పదవి విషయంలో ఎలాంటి విభేదాలు లేవని వెల్లడి

మీడియాలో మాత్రమే ఊహాగానాలు వస్తున్నాయన్న శివకుమార్

పార్టీలో లేదా ప్రభుత్వంలో 'మార్పు'పై ఎలాంటి చర్చ లేదని స్పష్టీకరణ

## ఆరావళి మైనింగ్‌పై వెనక్కి తగ్గిన కేంద్రం

ఆరావళి పర్వతాల్లో కొత్త మైనింగ్ లీజులపై పూర్తి నిషేధం విధించిన కేంద్రం

రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ఆదేశాలు

ఢిల్లీ నుంచి గుజరాత్ వరకు విస్తరించిన పర్వతశ్రేణికి వర్తింపు

సుస్థిర మైనింగ్ కోసం ప్రత్యేక ప్రణాళిక రూపకల్పనకు ఐసీఎఫ్ఆర్ఈకి బాధ్యత

ఇప్పటికే ఉన్న గనులపై మరింత కఠిన నిబంధనలు అమలు





బీఆర్ఎస్ హయాంలో ఇరిగేషన్ శాఖకు

## చీకటి రోజులు

పాలమూరు ఎత్తిపోతలపై బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి లేదన్న ఉత్తమ్

కాళేశ్వరం పేరుతో వేల కోట్లు.. ఫలితం శూన్యం

కృష్ణా జలాల విషయంలో బీఆర్ఎస్ ఘోర వైఫల్యం

మూడేళ్లలో ఎస్ఎల్బీసి పూర్తి చేస్తామని హామీ

# మళ్లీ.. అధికారం మాదే: సీఎం రేవంత్

### 119 ఉంటే 80.. 153 ఉంటే 100 సీట్లకు పైగా గెలుస్తాం: సీఎం రేవంత్

నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం కేసీఆర్ కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వ..

కొడంగల్ గడ్డ మీద నుంచి ఇదే నా సవాల్.. ఇదే నా శపథం

బీఆర్ఎస్, కల్వకుంట్ల చరిత్ర గతమే.. తెలంగాణ భవిష్యత్ కాంగ్రెస్సే..

పెద్ద పంచాయతీలకు రూ.10 లక్షలు,చిన్న జీపీలకు రూ.5 లక్షలు ఇస్తాం

అన్ని ప్రభుత్వ బడుల్లో ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం

పంచాయతీ పాలకవర్గాల ఆత్మీయ సమ్మేళనంలో సీఎం వెల్లడి

మహబూబ్‌నగర్: 'వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మూడింట రెండొంతుల మెజార్టీతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. 119 నియోజకవర్గాలు ఉంటే 80 సీట్లతో, డీలిమిటేషన్‌తో 153 ఉంటే 100 సీట్లకు పైగా గెలిచి అధికారంలోకి వస్తాం'అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'నీ రాజకీయమేందో నేను చూస్తా. నేను రాజకీయం చేసినంత కాలం కల్వకుంట్ల కాలకూట విషం లాంటి కేసీఆర్ కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వ. కొడంగల్ బిడ్డగా ఈ గడ్డ మీద నుంచి శపథం చేస్తున్నా. నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం కేసీఆర్ కుటుంబానికి అధికారం అనేది ఓ కల. బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ చరిత్ర గతమే. మీ పార్టీకి, మీకు భవిష్యత్ లేదు. రాష్ట్రానికి నీ తరఫున ఒరిగేదేమీ లేదు. తెలంగాణ భవిష్యత్ కాంగ్రెస్సే'అని రేవంత్ అన్నారు. బుధవారం నారాయణపేట


(మిగతా 2వ పేజీలో)




# జనం ఛీకొడుతున్నా మారవా రేవంత్?

### అహంకారపు మాటలతో ప్రజలను అవమానిస్తున్న సీఎం: కేటీఆర్

### జలహక్కులపై రాజీపడిన వాస్తవం దాచేందుకే నీచ వ్యాఖ్యలు

### 2028లో కాంగ్రెస్‌కు ప్రజలే రాజకీయ సమాధి కడతారు

హైదరాబాద్, డిసెంబర్ 24 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన అహంకారపూరిత, అసభ్య వ్యాఖ్యలపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర జలహక్కులను కాపాడడంలో పూర్తిగా విఫలమైన సీఎం, తన వైఫల్యాలు బయటపడటంతో తట్టుకోలేక నీచమైన మాటలకు దిగుతున్నారని విమర్శించారు. సభ్యత, సంస్కారం లేని వ్యాఖ్యలు చూసి ప్రజలు చీదరించుకుంటున్నా, ఛీకొడుతున్నా కూడా రేవంత్‌రెడ్డికి బుద్ధి రావడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఈ మేరకు బుధవారం కేటీఆర్ ఒక ప్రకటన విడుదల చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును గొంతుకోసి, సొంత జిల్లాకే ద్రోహం చేసిన వ్యక్తి రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. నీటి హక్కుల విషయంలో కాంగ్రెస్ చేసిన రాజీ వ్యవహారం బయటపడుతుందన్న భయంతోనే సీఎం చిల్లర డైలాగులతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. "సమాధానం చెప్పలేని అసమర్థతే రేవంత్ రాజకీయ శైలి" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**అసెంబ్లీలోనూ, ప్రజల్లోనూ కాంగ్రెస్ జలద్రోహం బట్టబయలు**

రాబోయే శాసనసభ సమావేశాల్లో, ప్రజా వేదికలపై ప్రతిచోటా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన జలద్రోహాన్ని ఎండగడతామని కేటీఆర్ స్పష్టం చేశారు. పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రానికి నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకునేది లేదని, తెలంగాణ గౌరవాన్ని కాపాడేందుకు ప్రశ్నిస్తూనే ఉంటామని తెలిపారు. తాము ఢిల్లీ బానిసలు కాదని, రైతన్నల హక్కులకు భంగం కలిగితే భగ్గుమంటామని హెచ్చరించారు. తిట్లు, బూతులు,



డైవర్షన్ రాజకీయాలతో ప్రజలను మోసం చేయడం ఇక సాగదని, జనం అన్నీ గమనిస్తున్నారని సీఎంకు సూచించారు. సందర్భం వచ్చినప్పుడు తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని, 2028 ఎన్నికల్లో ఆ పార్టీకి రాజకీయంగా అంతిమ ఘడియ తప్పదని కేటీఆర్ ధీమా




# సంస్థాన్ నారాయణపురం గ్రామంలో వెలసిన విద్యాకుసుమం!

**విద్యావేత్తగా ఎదిగి పేద, మధ్యతరగతి విద్యార్థి, విద్యార్థినిలకు ఉచిత విద్యను అందిస్తున్న ఉన్నతుడు..**

**"జ్ఞానమే సంపద" విద్య ఆయుధం" అని చాటిన విద్యావేత్త- రాపర్తి సురేష్ గౌడ్**

**స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ పుట్టినరోజుని పురస్కరించుకొని వార్త మిర్రర్ ప్రతినిధి స్పెషల్ స్టోరీ**





సంస్థాన్ నారాయణపురం గ్రామంలో పేద, మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన విద్యా కుసుమం" ఉన్నత విద్యను అభ్యసించి, విద్య సంస్థలను ఏర్పాటు చేసి, నేడు విద్యావేత్తగా గుర్తింపు పొందిన రాపర్తి సురేష్ గౌడ్, స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ గా, రంగారెడ్డి జిల్లా ప్రైవేటు డిగ్రీ కళాశాలల కమిటీ చైర్మన్ గా. పూర్ణ నంది తెలుగు తేజం అవార్డు గ్రహీత, సామాజికవేత్త రాపర్తి సురేష్ గౌడ్ చేస్తున్న సేవలను మీ ముందుకు తీసుకు వస్తున్న వార్త మిర్రర్ ప్రతినిధి

**స్వగ్రామంలో సామాజిక సేవా కార్యక్రమాలు**

స్వగ్రామం సంస్థాన్ నారాయణపురం గ్రామంలో నిరుపేదల కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే విషయం తెలిస్తే వారి కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం కింద 5000/ వేల సహాయం అందజేయడం అతని సేవా భావం.! గ్రామంలో క్రీడలు నిర్వహిస్తే తన వంతు బాధ్యతగా యువత క్రీడల్లో రాణించాలని క్రీడా భావం పెంపొందించుకోవాలని యువతని ప్రోత్సహిస్తూ ఆ క్రీడలకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ, గ్రామ యువతకు క్రీడా స్ఫూర్తిని అందిస్తున్న స్ఫూర్తి



ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



**విద్యాసంస్థల ఏర్పాటు పేద, మధ్యతరగతి విద్యార్థినీలకు చేయూత**

రామంతపూర్ లోని స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాల నిర్వహిస్తూ, స్వగ్రామం విద్యార్థినిలకు ఇతర ప్రాంతాల పేద, మధ్యతరగతి విద్యార్థినీల కు ఉచిత విద్యను అందిస్తూ, పేద మధ్యతరగతి విద్యార్థినీలకు ప్రభుత్వం నుంచి ఫీజు రిబర్స్మెంట్ రాకపోయినా వారి విద్యా సర్టిఫికెట్లను వారి చేతికిచ్చి ఉన్నత విద్యకు వెళ్లడానికి కృషి చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

**యువత ఆధ్యాత్మిక వైపు నడవాలి**

నగరంలో స్వగ్రామంలో వినాయక చవితి, దుర్గామాత ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, నేటి యువత ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని కృషి చేస్తూ గణేష్ నవరాత్రి మండపాలకు, దుర్గ నవరాత్రి మండపాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ, తానే మండపాలు నిర్మాణానికి కృషి చేస్తూ, ప్రత్యేక పూజ లో పాల్గొంటూ యువతని ఆధ్యాత్మిక వైపు నడిపిస్తున్న స్ఫూర్తి ఫౌండేషన్ అధినేత

**రైతు క్షేమం కై గ్రామ జానకమ్మ చెరువు కట్ట మైసమ్మకు ముక్కు**

నారాయణపూర్ గ్రామంలో వర్షాలు లేక ఉపాధి హామీలకు పనులు లేక గ్రామంలో రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించి, రైతు నాయకుల సమక్షంలో జానకమ్మ చెరువు నిండి అలుగు వెళితే అమ్మవారికి యాట కోసి ముక్కు చెల్లించుకుంటానని మొక్కుకున్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, ఆ సమయం రానే వచ్చింది భారీగా వర్షాలు పడి జానకమ్మ చెరువు నుండి అలుగు వెళుతున్న సమయంలో నాటి ముక్కు తీర్చుకోవాలని, రైతులతో మాట్లాడి రైతుల సమక్షంలో జానకమ్మ కట్ట మైసమ్మ తల్లికి ఘనంగా పూజలు నిర్వహించి, యాట కోసి రైతులతో కలిసి భోజనం చేసిన యువ రైతు స్ఫూర్తి ఫౌండేషన్ అధినేత రాపర్తి సురేష్ గౌడ్



**గ్రామ స్వరాజ్యం సర్పంచ్ ల సమ్మేళనంలో ఎంపీ రఘునందన్‌రావు చేతుల మీదుగా మెమొంటో అందుకున్న తాజ్‌పూర్ సర్పంచ్ ర్యాకల సంతోష-శ్రీనివాస్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : హైదరాబాద్ లో 10టీవీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ స్వరాజ్యం సర్పంచ్ ల మహా సమ్మేళనంలో రాష్ట్ర ప్రతినిధుల చేతుల మీ దుగా మెమొంటో అందుకున్న తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష -శ్రీనివాస్ మాట్లాడుతూ గెలుపొందిన తొలినాళ్లలోనే మమ్ములను గౌరవించి, మెమొంటోలు అందించి మేము గ్రామానికి చేయాల్సిన పనులను గుర్తు చేస్తూ మాలో గ్రామ అభివృద్ధిలో స్ఫూర్తిని పెంపొందించారని తెలిపారు.

# మళ్లీ.. అధికారం మాదే: సీఎం రేవంత్

**(మొదటి పేజీ తరువాయి)జ**

జిల్లా కోస్గిలోని ఓ ఫంక్షన్ హాల్లో బుధవారం కొడంగల్ నియోజక వర్గంలోని పంచాయతీ పాలకవర్గాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నూతన సర్పంచ్‌లకు శాలువాలు కప్పి సన్మానించిన తర్వాత సీఎం మాట్లాడారు. ఆయన మాటల్లోనే... 'కేసీఆర్.. నీ వయసు, అనుభవానికి గౌరవిస్తాం. ప్రతిపక్ష నాయకుడిగా మీకు హోదా ఉంది. శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేశాం. 29 నుంచి చర్చలు జరగనున్నాయి. ఆ రోజు మీరు అడిగినన్ని రోజులు అసెంబ్లీ నడిపిస్తాం. మీరు చెప్పినవన్నీ చర్చకు పెడతాం. ముఖాముఖి చర్చిద్దాం. వెనుక మాట్లాడి.. వెనుక ఉరుకుడు కాదు. అభివృద్ధి, రైతు భరోసా, రుణమాఫీ, ఆడబిడ్డలకు ఇచ్చిన ఉచిత బస్సు మీద మాట్లాడుదామా చెప్పండి. లేకపోతే మీరు ఏం కోరుకుంటారో చెప్పండి. అప్పులా, నీళ్లా, మీరు కట్టి కూలిన కాళేశ్వరమా, టెలిఫోన్ ట్యాపింగా, ఇంకా అభివృద్ధి మీదనా. షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లపైనా.. దేనిపైనైనా నేను సిద్ధం. మీరు మొహం చాటేసి.. ఖాళీగా ఉన్నప్పుడు పార్టీ ఆఫీస్‌కు వచ్చి.. పది మంది చెంచాలను పెట్టుకుని వారి ముందు పొంకనాలు కొట్టుడు కాదు. రంగారెడ్డి, నల్లగొండ, మహబూబ్‌నగర్ అంటూ సభ పెడతాడట. మీరు ఎక్కడైనా పెట్టుకోండి. నేను వద్దన్నానా. ఎన్నికలు ముగిసినయ్.. ఇంకా సందులకు రమ్మంటే ఎలా? చర్చ చేయడానికి సభ ఉంది. ప్రజలు అసెంబ్లీలో చర్చ చేయమని చెబుతుండ్రు. ఎవరేం మాట్లాడుతారో వారు వింటరు. ఆ తర్వాత విజ్ఞులైన ప్రజలే తీర్మానం చేస్తరు.



**ఇంత ఓడగొట్టినా సిగ్గు లేదా..**

కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌నే బందీఖానా చేసుకున్నడు. ఆయన్ను అరెస్ట్ చేసి చర్లపల్లి, చంచల్‌గూడకు పంపించినా ఇదే అయితది. ప్రభుత్వానికి తిండి బరువు. ఆయన మీద ఒక్క కేసూ పెట్టలేదు. కేసీఆర్ నా మీద 181 కేసులు పెట్టి చర్లపల్లి, చంచల్‌గూడ జైల్లో బంధించాడు. నన్ను ఎన్నో రకాలుగా సతాయించాడు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు పేదలను ఆస్తులను గుంజుకుండ్రు. కేసులు పెట్టి హింసించిండ్రు. నాకు ఈ బాధ్యత వచ్చాక ఆలోచన చేశా. బాధను దృష్టిలో పెట్టుకుని పగ సాధించే కార్యక్రమం పెట్టుకుంటే రాష్ట్రానికి నష్టం జరుగుతుందని భావించా. పైన దేవుడు చూస్తున్నడు. వాళ్ల పాపాలన్నీ దేవుడు మిత్తితో తీరుస్తుండు. నేను సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే ఆయన నడుం ఇరిగింది. అసెంబ్లీలో ఓడగొట్టినం. పార్లమెంట్ ఎన్నికల్లో గుండుసున్నా చేసినం. ఇటీవల జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బోరబండలో బండ కింద పాతిపెట్టినం. సర్పంచ్ ఎన్నికల్లో రాష్ట్రంలోని 12,726 స్థానాల్లో 8,335 మందిని గెలిపించుకున్నాం. ఇంత ఓడగొట్టినా సిగ్గు లేదా?

**నన్ను గెలక్కు.. అన్నీ చూశా..**

నా తోలు తీస్తానని అంటావా.. షేక్‌పేటలో మటన్ కొట్టు మస్తాన్ ఉంటడు. ఆయన రోజూ మేకలు కోసి మండి నడుపుతుంటడు. కేసీఆర్ ఖాళీగా ఉన్నడు. తోలు తీస్తడు.. ఆయనకు నౌకరీ ఇవ్వమని చెప్పిన. నౌకరీ అయ్యాక ఇంటికి పోయేటప్పుడు దావత్‌కు ఉచితంగా ఇంత బోటి, కాళ్లు, తలకాయ పెట్టు పాపం.. సాయంత్రం రెండేసేటప్పుడు తీసుకుంటడని. మాజీ సీఎంగా, రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రిగా, సీఎంగా పనిచేశానని చెప్పుకునే నువ్వు ఇలాంటి మాటలా మాట్లాడేది. మేము ఫ్యూచర్ సిటీ కడుతుంటే తొక్క, తోలు అంటవా. మా సర్పంచులు వచ్చారు. నువ్వు తోలు తీసుడు కాదు. నిన్ను చీల్చి చింతకు కట్టి చింతమడకలో వేలాడదీసి కొడ్తరు. కొడంగల్ వస్తవా.. మమ్మల్నే చింతమడకకు రమ్మంటవా. ఒక్కటైనా అక్కరకొచ్చే మాట మాట్లాడావా? నన్ను గెలక్కు. నేను అన్నీ చూసిన. నల్లమల అడవుల నుంచి వచ్చిన.

హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం పడిపోయిందని కేసీఆర్ కొడుకు కేటీఆర్ విమర్శిస్తడు. తండ్రి ఏమో ప్రభుత్వం రియల్ దందా చేస్తోందంటడు. రియల్ ఎస్టేట్ బిజినెస్ వల్ల అభివృద్ధి జరుగుతుంది. వ్యాపారం, ఆదాయం పెంచుతుంది. నేను అయ్య పేరు చెప్పి మంత్రిని కాలే. పాస్‌పోర్టు బ్రోకర్ల దందా చేయలే. ఆంధ్రలోని గుంటూరు, గుడివాడలో చదువుకున్న నీకేం తెలుసు తెలంగాణ గురించి. మీ జాతినంతా తెచ్చుకో.. మా ఊరికొస్తవా? లేదా మేమే మీ ఊరికి రావాలా? గతంలో గజ్వేల్ వచ్చి చూడు అన్నావ్. లక్షల మంది కార్యకర్తలతోపోయి తొక్కితే పాతాళానికి పోయినవ్. మేం కక్ష సాధింపు రాజకీయాలు చేయం. ఎవరి సొమ్ము గురించి ఆలోచన చేయం. మా కాళ్లలో కట్టెలు పెడితే మాత్రం ఊకోం. మా సంగతి చూపిస్తాం.

# 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)జ**

నీటి భద్రతను కీలక మిషన్‌గా పరిగణించి, నీటి వనరుల సమర్థ విని యోగంపై దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు తెలిపారు. నీటి ఆడిట్ నిర్వహి ంచాలని, వివాదాలకు తావులేకుండా చూడాలని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు సస్యశ్యామలంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. 'మేడ్ ఇన్ ఆంధ్ర' బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించాలని, అరకు కాఫీ తరహాలో రాష్ట్ర ఉత్పత్తులకు నాణ్యతతో కూడిన గుర్తింపు తీసుకురావాలని సీఎం సూచించారు. రవాణా వ్యయాన్ని తగ్గించేందుకు లాజిస్టిక్స్ మాస్టర్ ప్లాన్, స్వచ్ఛాంధ్ర కోసం సర్క్యులర్ ఎకానమీ, సాంకేతికత వినియోగంతో పౌర సేవలను సులభతరం చేయడం వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆరావళి మైనింగ్‌పై వెనక్కి తగ్గిన కేంద్రం

ఆరావళి పర్వత శ్రేణుల పరిరక్షణ దిశగా కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పర్వత శ్రేణిలో కొత్తగా ఎలాంటి మైనింగ్ లీజులు మంజూరు చేయవద్దని పూర్తిస్థాయిలో నిషేధం విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీ నుంచి గుజరాత్ వరకు విస్తరించి ఉన్న మొత్తం ఆరావళి ప్రాంతానికి ఈ ఆదేశాలు వర్తిస్తాయని కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (%వీశీజుఖీడజజ%) స్పష్టం చేసింది. అక్రమ, అనియంత్రిత మైనింగ్‌కు అడ్డుకట్ట వేయడంతో పాటు ఈ పర్వతాలను ఒకే భౌగోళిక వ్యవస్థగా పరిరక్షించడమే తమ లక్ష్యమని కేంద్రం పేర్కొంది. ఈ నిషేధాన్ని మరింత పటిష్ఠంగా అమలు చేసేందుకు గాను ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ (%×జఖీ=జు%)కు కీలక బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతం ఉన్న నిషేధిత ప్రాంతాలకు అదనంగా, మైనింగ్‌ను శాశ్వతంగా నిషేధించాల్సిన మరిన్ని ప్రాంతాలను శాస్త్రీయంగా గుర్తించాలని ఆదేశించింది. అలాగే మొత్తం ఆరావళి ప్రాంతానికి 'సుస్థిర మైనింగ్ యాజమాన్య ప్రణాళిక'ను రూపొందించాలని సూచించింది. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే అనుమతులతో నడుస్తున్న మైనింగ్ కార్యకలాపాలపై మరింత కఠిన నిబంధనలు అమలు చేయాలని, పర్యావరణ నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా చూడాలని కేంద్రం రాష్ట్రాలకు స్పష్టం చేసింది. భూగర్భ జలాలను పరిరక్షించడంలో ఆరావళి పర్వతాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వాటి సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించింది.

# ముఖ్యమంత్రి మార్పా, ఈ ప్రచారం ఎందుకు జరుగుతోంది?

కర్ణాటక కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ మార్పు, ముఖ్యమంత్రి పదవి అంశంపై ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే. శివకుమార్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. నాయకత్వ మార్పు అంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. ముఖ్యమంత్రి పదవి కోసం తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని చెప్పడం గమనార్హం. "అసలు ఈ ఊహాగానాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి? మీడియాలో మాత్రమే ఈ ప్రచారం జరుగుతోంది. పార్టీలో లేదా ప్రభుత్వంలో ఎక్కడా ఎటువంటి ప్రచారం జరగడం లేదు" అని న్యూఢిల్లీలోని కర్ణాటక భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పేర్కొన్నారు. మిగతా రెండున్నరేళ్లు ఉప ముఖ్యమంత్రిగా కొనసాగడం మీకు సమ్మతమేనా అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, పార్టీలో పదవుల కంటే కార్యకర్తగా ఉండటమే తనకు సంతోషమని పేర్కొన్నారు. కార్యకర్త అనేది తనకు శాశ్వత పదవి అని, 1980 నుండి కార్యకర్తగా ఉన్నానని, భవిష్యత్తులోనూ కొనసాగుతానని అన్నారు. ప్రస్తుతం ఢిల్లీలో తమ పార్టీకి చెందిన కీలక నాయకులు ఎవరూ లేరని, అందుకే కలవడం లేదని వెల్లడించారు. మల్లికార్జున ఖర్గే బెంగళూరులో ఉండగా, రాహుల్ గాంధీ పర్యటన ముగించుకుని వచ్చారని, కాబట్టి ఆయనను ఇబ్బంది పెట్టడం ఇష్టం లేదని తెలిపారు. ముఖ్యమంత్రిగా తానే పూర్తి కాలం కొనసాగుతానని సిద్ధరామయ్య ఇటీవల అసెంబ్లీలో ప్రకటించారు. ఆ తర్వాత ఇరువురి మధ్య మాటల యుద్ధం నడిచింది. ఇలాంటి సమయంలో శివకుమార్ చేసిన తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

# ఆర్థిక సంస్కరణలకే పరిమితం కాని పీవీ నరసింహారావు : పీవీ ప్రభాకర్ రావు

### ఘనంగా పీవీ నరసింహారావు వర్ధంతి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 24....దివంగత ప్రధాని పీవీ నరసింహారావు 21వ వర్ధంతి సందర్భంగా నగరంలో ని పీవీ ఘాట్ వద్ద నిర్వహించిన స్మరణ సభలో ఆయన తనయుడు పీవీ ప్రభాకర్ రావు ఘన నివాళులు అర్పించారు. పీవీ నరసింహారావు వారసత్వం కేవలం ఆయన చేపట్టిన ఆర్థిక సంస్కరణలకే పరిమితం కాదని ఈ సందర్భంగా ప్రభాకర్ రావు అన్నారు.నరసింహారావును ఒక కర్మయోగి, స్థితప్రజ్ఞుడుగా అభివర్ణించిన ఆయన, దేశం కీలక మార్పుల దశలో ఉన్న సమయంలో గాఢమైన మేధస్సుతో పాటు అంతర్గత స్థైర్యంతో దేశానికి మార్గనిర్దేశం చేసిన మహానేతగా గుర్తు చేశారు.భూసంస్కరణలు, విద్యాసంస్కరణల్లో నరసింహారావు కీలక పాత్ర పోషించారని ప్రభాకర్ రావు తెలిపారు. సామాజిక సమానత్వం, జ్ఞాన సాధికారతే దేశ దీర్ఘకాలిక అభివృద్ధికి మూలస్తంభాలని ఆయన విశ్వసించేవారని చెప్పారు. గ్రామీణ, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో నవోదయ విద్యాలయాల విస్తరణకు నరసింహారావు చేసిన కృషిని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు.అంతేకాకుండా, లుక్ ఈస్ట్ పాలసీ ద్వారా ఆగ్నేయాసియాతో భారతదేశ సంబంధాలను పునర్నిర్వచించిన దూరదృష్టి గల విదేశాంగ విధానాన్ని కూడా ప్రభాకర్ రావు గుర్తుచేశారు. నరసింహారావు వ్యూహాత్మక దృక్పథం, నిశ్శబ్ద సంకల్పంతోనే భారత్ అణు సామర్థ్యం, క్షిపణి సాంకేతికతలో కీలక ముందడుగులు వేసిందని, జాతీయ భద్రతకు బలమైన పునాదులు పడినాయని తెలిపారు."పండితత్వంతో కూడిన వినయం, ధైర్యంతో కూడిన సమ్మతి, సంస్కరణలతో కూడిన స్థిరత్వయివి నరసింహారావు నాయకత్వ లక్షణాలు. ఆయన ఆలోచనల ముద్ర నేటి 'న్యూ ఇండియా'లో స్పష్టంగా కనిపిస్తోంది," అని ప్రభాకర్ రావు అన్నారు.ఈ స్మరణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హెచ్. వెంకుగోపాల్ రావు, ఎస్. రాజయ్య, బీజేపీ చీఫ్ మీడియా ప్రతినిధి ఎన్.వి. సుభాష్, సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీవైజేఎఫ్) అధ్యక్షుడు డా. జితేందర్ రావు తనుగుల, పీవీ శరత్, పి. సుశీల్ కుమార్, పీవీ మధన్ మోహన్, పీవీ కిరణ్, ఎం. హరి బాబు, ఉదయ్ నగరాజు తదితర ప్రముఖులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, పీవీ నరసింహారావు కుటుంబ సభ్యులు హాజరయ్యారు.దేశ ప్రజాస్వామ్య, అభివృద్ధి ప్రయాణాన్ని నిరంతరం ప్రభావితం చేస్తున్న ఒక మహా నేతకు ఈ సభ ఘన నివాళి అర్పించింది.

# వైదేహి నగర్ నార్త్ కాలనీలో ఉచిత మందుల పంపిణీ, వైద్య పరీక్షలు,

### హిమాలయ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం సేవలు

### కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పోగుల రాంబాబు వెల్లడి



ఎల్బీనగర్ 24 డిసెంబర్ వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ అసోసియేషన్, సాయి స్థలి సంయుక్త ఆధ్వర్యంలో హిమాలయ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు తెలిపారు. గురువారం తమ కాలనీ పరిధిలోని సాయిబాబా ఆలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్ గైనకాలజిస్టు ఆర్థోపెడిక్ మరియు ఉచిత మందులు వైద్య పరీక్షలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. కాలనీ వాసులతోపాటు పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



# గొర్రెలు, మేకల కొరకు ఉచిత నట్టల మందు పంపిణీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 24

గోర్ల మేకల పెంపకం దార్ల సంఘం జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గంగుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం రోజు రాయికల్ మండలం మహితాపూర్ గ్రామంలో గొర్ల కాపరులకు గొర్రెలు, మేకల కొరకు నట్టల మందు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్, ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్ రెడ్డి, గ్రామ గొర్ల కాపరులు వెంకన్న, ఎల్లయ్య.ల, మల్లయ్య, మల్లేష్, కొండయ్య, పోచయ్య, గంగన్న, లక్మి, గంగారాం, సంతోష్, రాజన్న, మల్లయ్య, రాజ మల్లు, సతీష్, పశు వైద్య సిబ్బంది, రాజ గంగారాం తది తరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలో అత్తాపూర్ ఉక్మస్ అబాకస్ విద్యార్థుల హవా..




సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 24....తెలంగాణ రాష్ట్ర స్థాయి యూసీఎంఏఎస్ అబాకస్ (%ఖజహీూూ ాూదీూజఖూ%) పోటీలు ఘనంగా జరిగాయి. అందులో అత్తాపూర్ లోని ఉక్మస్ అబాకస్ (యూనివర్సల్ కాన్సెప్ట్ ఆఫ్ మెంటల్ అరిత్మేటిక్ సిస్టమ్)విద్యార్థులు అద్భుతమైన విజయాలతో విజృంభించారు. ఈ UCMAS ABACUS 5–12 సంవత్సరాల మధ్య వయసు గల పిల్లల కోసం ప్రతి సంవత్సరం రాష్ట్ర, జాతీయ %ు% అంతర్జాతీయ పోటీలను నిర్వహిస్తోంది. ఈ అబాకస్ పోటీలు పిల్లలు ఆసక్తిగా పాల్గొనేందుకు, అలాగే వారి మానసిక, దృశ్య, విశ్లేషణాత్మక నైపుణ్యాలను ప్రదర్శించేందుకు ఉపయోగపడతాయి.ఈ కార్యక్రమంలో %ఖజహీూూ ాూదీూజఖూ%, అత్తాపూర్ విద్యార్థులు సాధించిన విజయాలు :ఇషాన్ నందూరి :జనింగ్ కేటగిరీ –%జ% లో ఛాంపియన్ ట్రోఫీతో పాటు 1500/– నగదు బహుమతివేదాంష్ తిరునగరి : విజువల్ రౌండ్‌లో మాడ్యూల్ ఛాంపియన్ ట్రోఫీ (లెవెల్– , ?2,500 నగదు బహుమతి. అలాగే లిజనింగ్ రౌండ్‌లో ఛాంపియన్ ట్రోఫీ, ?1,500 నగదు బహుమతిచేతన్ తిరునగరి : 1,000 నగదు బహుమతితో పాటు విజువల్ రౌండ్‌లో గ్రూప్ ఛాంపియన్ ట్రోఫీ (లెవెల్– %ఖీ%). అలాగే ?1,000 నగదు బహుమతితో పాటు లిజనింగ్ రౌండ్‌లో రన్నరప్ %×% ట్రోఫీరిహాన్ మహంకాళి :కేటగిరీ– ఈ లో ఛాంపియన్ సీహెచ్ పియూష్ పట్నాయక్ : కేటగిరీ– %దీ%2 లో రన్నరప్ – ప్రమత యశ్వి :కేటగిరీ %ూ% లో రన్నరప్– 1భవ్యేష్ :కేటగిరీ %జు%2 లో రన్నరప్ –4అమోఘ్ కృతిక్ :లిజనింగ్ కేటగిరీ – %జ%లో రన్నరప్ –4 మోక్షిత్ :3వ రన్నరప్ ట్రోఫీలోచన ప్రియ :కేటగిరీ %దీ%2లో రన్నరప్ – 4అద్యంత్ సాహు :కేటగిరీ %ూ%1 లో రన్నరప్ – 5 యశ్వి :కేటగిరీ %ూ%1 లో రన్నరప్ –1ఈ సందర్భంగా అత్తాపూర్, %ఖజహీూూ ాూదీూజఖూ% ప్రిన్సిపాల్ అన్నపూర్ణ కొద్దూరు తమ సంస్థకు ఇన్ని అవార్డులు తెచ్చిపెట్టినందుకు విద్యార్థులను అభినందించారు. అలాగే విద్యార్థులకు అద్భుతమైన శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు శ్రీమతి శశి జలన్, మిస్ రాజేశ్వరిల కృషిని కూడా అభినందించారు. విద్యార్థులు ఈ స్థాయికి చేరుకోవడానికి మార్గనిర్దేశం చేసిన తల్లిదండ్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



# ఇటిక్యాల గ్రామ పంచాయతీ పాలకవర్గంని సన్మానించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 24

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామ పంచాయతీ పాలకవర్గం సర్పంచ్ నీరేటి శ్రీను, ఉపసర్పంచ్ సాయిరెడ్డి, వార్డ్ సభ్యులు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులందరినీ జీవన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీరేటి శ్రీను మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో జీవన్ రెడ్డి ఎన్నో ముఖ్యమైన పనులు చేశారని, భవిష్యత్తులో కూడా సహకారం కొనసాగాలని కోరారు. అనంతరం మాట్లాడిన జీవన్ రెడ్డి, ఇటిక్యాల గ్రామానికి తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ, గ్రామ ప్రగతిలో తన వంతు పాత్ర ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామస్తుల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేస్తుంది అని అన్నారు.. ఇట్టి కార్యక్రమం లో వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### - తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రశాంతనగర్ మేనేజర్ సాయల లీలావతి

### పాపిరెడ్డి కాలనీలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు






శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ బీమా పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రశాంతనగర్ శాఖ మేనేజర్ సాయల లీలావతి పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం పరిధిలోని పాపిరెడ్డి కాలనీలో గల జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద బుధవారం గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో 'ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు' నిర్వహించారు.ఈ సందర్భంగా మేనేజర్ లీలావతి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బ్యాంక్ ఖాతాను కలిగి ఉండాలని, ముఖ్యంగా 'ప్రధానమంత్రి జన్ ధన్' ఖాతాలు లేని వారు వెంటనే కొత్త ఖాతాలను తెరవాలని సూచించారు. బ్యాంక్ ద్వారా అందుతున్న సామాజిక భద్రతా పథకాలైన ఎమ్ ఎస్ బీ వై(జీవన జ్యోతి బీమా), పీ ఎమ్ ఎస్ బీ వై (సురక్ష బీమా) మరియు అటల్ పెన్షన్ యోజన (ఏ పీ వై) వంటి పథకాల ప్రాముఖ్యతను ఆమె వివరించారు.సదస్సులోని ముఖ్యాంశాలు:(కే వై సీ )అప్‌డేట్: బ్యాంక్ ఖాతాదారులు క్రమం తప్పకుండా తమ కేవైసీ (కే వై సీ )వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని, లేనిపక్షంలో లావాదేవీలకు ఆటంకం కలుగుతుందని తెలిపారు.డీ.ఫ్ ఖాతాలు: పదేళ్ల పాటు లావాదేవీలు జరపని ఖాతాలు డీ.ఫ్. కు బదిలీ అవుతాయని, అటువంటి ఖాతాదారులు వెంటనే బ్యాంకును సంప్రదించి తమ సొమ్మును క్లెయిమ్ చేసుకోవాలని కోరారు.రుణాల చెల్లింపు: పొదుపు సంఘాల మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.గోల్డ్ లోన్స్: బ్యాంకులో అతి తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై రుణాలు అందిస్తున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు.పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో రిటైర్డ్ మేనేజర్ కె. శ్రీనివాసరావు, ఫీల్డ్ ఆఫీసర్ ప్రియా భాంధవి, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఇ. నాగ మల్లేశ్వరి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు జి. శ్రీకాంత్, ఆర్. రామ, ఆర్.పి. దేవి తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు అవగాహన కల్పించడానికి వి. సత్యం కృష్ణ కళాజాత బృందం ప్రదర్శించిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సదస్సులో బ్యాంక్ సిబ్బంది మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# కేంద్ర ప్రభుత్వ న్యాయవాదుల నియామకం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 24 జగిత్యాల జిల్లాలోని పలు కోర్టులలో కేంద్ర ప్రభుత్వం తరపున వాదించడానికి కేంద్ర ప్రభుత్వ న్యాయశాఖ జగిత్యాల జిల్లాలోని పలు న్యాయవాదులను కేంద్ర ప్రభుత్వం న్యాయవాదులుగా నియమించింది. ఇందులో కేంద్ర ప్రభుత్వ ప్రధాన న్యాయవాదిగా శ్రీ చిలుకమర్రి మదన్ మోహన్, అదనపు న్యాయవాదులుగా అనుమల్ల కృష్ణ హరి, బెజ్జారపు ప్రవీణ్ కుమార్, సుతారి శ్రీనివాస్, జున్ను రాజేందర్ లు నియామకమయ్యారు, వీరు జగిత్యాల జిల్లాలోని పలుకోర్టులలో కేంద్ర ప్రభుత్వం తరపున అన్ని కేసులలో వాదనలు వినిపిస్తారు. ఇట్టి నియామకానికి సహకరించిన నిజామాబాద్ ఎంపీ శ్రీ ధర్మపురి అరవింద్, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు శ్రీ రామ్ చందర్ రావు, బిజెపి లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గోకుల్ రామారావు కు వారు ధన్యవాదాలు తెలియజేశారు. రాయికల్ మండల వాసి అయిన చిలుకమర్రి మదన్ మోహన్ జిల్లా ప్రధాన కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా నియామకమైన సందర్భంగా రాయికల్ పట్టణ శాఖ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి తదితరులు అభినందనలు తెలియజేశారు.

# వికలాంగురాలికి ట్రై సైకిల్ అందజేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 : మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసీ మీర్పేట్ ప్రాంతం లెనిన్ నగర్ మురళీకృష్ణ కళానగర్‌లో నివాసముంటున్న ఏ. చంద్రకళ (భర్త: నరేందర్) అంగవైకల్యంతో బాధపడుతూ మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని అర్జీ ద్వారా సహాయం కోరారు.వారి విజ్ఞప్తికి తక్షణమే స్పందించిన సబితా ఇంద్రారెడ్డి ట్రై సైకిల్ మంజూరు చేసి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా బాధితురాలికి ధైర్యం చెప్పి, అవసరమైన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి శ్రీను నాయక్,మదారి రమేష్,జిల్లా విజయ్ కందుకూరు అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ సిల్వేరి సాంబశివ తదితరులు పాల్గొన్నారు.



# ఆలూరు లో పశువైద్య శిభిరం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 24

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరు లో కరీంనగర్ డైరీ ఆధ్వర్యలో పశువైద్య శిభిరం జరిగింది. పశువులకు గర్భస్థ పరీక్షలు, పాల దిగుబడి పెరిగేందుకు సూచనలు, మందులు ఉచితంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు మెక్కొండ రాంరెడ్డి, సూపెర్వైసర్ భారతపు రాజేష్, డాక్టర్ ప్రేమ్ కుమార్, వెటర్నరీ సూపర్వైసర్ రాములు, విఏ కార్తీక్, రంజిత్, లక్కం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బులియన్ మార్కెట్ అధ్యక్షుడికి ఆత్మీయ సన్మానం

### మూడవసారి ఎన్నికైన శ్రీనివాస్



కోరుట్ల వార్త మిర్రర్ డిసెంబర్ 24

కోరుట్ల పట్టణములోని వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయం ఆవరణలో ఉన్న బులియన్ మార్కెట్ భవన్లో బులియన్ మార్కెట్ ( బంగారు వ్యాపార సంఘ) అధ్యక్షునిగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికై విజయం సాధించిన బెజ్జారపు పెద్దోళ్ల శ్రీనివాస్ కి బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ శాలువాతో సన్మానిస్తు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ స్వర్ణకార సంఘ సభ్యుల ఉన్నతికి నిరంతరం కృషి చేయడంలో ముందు వరుసలో ఉన్న శ్రీనివాస్ అభినందనీయులు.ఇట్టి సన్మాన కార్యక్రమంలో స్వర్ణకార సంఘ జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి కనపర్తి సత్యనారాయణ స్వర్ణకార సంఘ కోరుట్ల పట్టణ మాజీ అధ్యక్షులు వేగ్యారపు శ్రీరాములు బిజ్జారపు రాజ గంగారం శ్రీరామోజు అజయ్ కుమార్ బిజ్జారపు శ్రీరాములు దురిశెట్టి శ్రీనివాస చారి అక్కినేపెల్లి శ్రీనివాస్ అక్కినేపెల్లి వెంకటరమణ తాడూరీ రమేష్ తోగిటి గంగాధర్ పురుషోత్తం కొండోజి మహేష్ కృష్ణమాచారి కొండోజు వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు .

# తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఫెలోస్‌గా ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ ప్రొఫెసర్లు







హైదరాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 24 ...ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఏ)లో పనిచేస్తున్న ఇద్దరు సీనియర్ ప్రొఫెసర్లకు ఇంజినీరింగ్ సైన్సెస్ రంగంలో వారి విశిష్ట సేవలకు గుర్తింపుగా తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఫెలోషిప్ లభించింది.ఈ గౌరవాన్ని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ప్రిన్సిపల్ %ు% ప్రొఫెసర్ డా. పి. చంద్రశేఖర్ మరియు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం హెడ్ ప్రొఫెసర్ డా. పి. సతీష్ కుమార్లు బుధవారం హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్ -ఎన్‌జీఆర్ఐ, ఎస్‌బీ హాల్లో జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో స్వీకరించారు.ఈ అవార్డులను ముఖ్య అతిథిగా హాజరైన ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి ప్రదానం చేయగా, ఈ కార్యక్రమంలో టీఏఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ చి. మోహన్ రావు, సెక్రటరీ జనరల్ ప్రొఫెసర్ ఎస్. సత్యనారాయణ పాల్గొన్నారు.ప్రొఫెసర్ పి. చంద్రశేఖర్ ప్రస్తుతం మెయిటీ ప్రాయోజిత ప్రాజెక్ట్ను నడుపుతున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా వాణిజ్య స్థాయిలో ఉపయోగించే ఐసీని అభివృద్ధి చేసి, దాని లక్షణాల పరిశీలన, పరీక్షలు నిర్వహించారు. ఇది సీ2ఎస్ (%జ2ూ%) కార్యక్రమం కింద ఒక రాష్ట్ర విశ్వవిద్యాలయం అభివృద్ధి చేసిన మొదటి స్వదేశీ ఐసీగా గుర్తింపు పొందింది. ఆయన ఇస్రో మరియు మ్యాథ్‌వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్‌లను కూడా నడుపుతున్నారు. అలాగే ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీలో సెంటర్ ఫర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్స్ స్థాపనలో కీలక పాత్ర పోషించారు. జపాన్‌లోని షిజువోకా యూనివర్సిటీ నుంచి పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్ పూర్తి చేసిన ప్రొఫెసర్ చంద్రశేఖర్‌కు 30 సంవత్సరాలకు పైగా పరిశ్రమ%-%విద్యా రంగ అనుభవం ఉంది. ఆయన 100కిపైగా పరిశోధనా వ్యాసాలు, నాలుగు పేటెంట్లు పొందారు. %ఖీ+ూ% ఆధారిత సిగ్నల్ ప్రాసెసింగ్, అనలాగ్ మిక్స్‌డ్ సిగ్నల్ ఐసీ డిజైన్, %+చీూ% రిసీవర్లు, హార్డ్‌వేర్ యాక్సిలరేషన్ రంగాల్లో నిపుణుడు. ఇప్పటివరకు 19 మంది పీహెచ్‌డీ విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. కాలేజ్ ప్రిన్సిపల్‌గా ఆధునీకరణ చర్యలు, విద్యా సంస్కరణల్లో కీలక పాత్ర పోషించారు. ఆయన సీనియర్ మెంబర్, %×జుజు, ×జు×% ఫెలో, అలాగే తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు %-% 2024 గ్రహీత. ప్రొఫెసర్ పి. సతీష్ కుమార్ ఒస్మానియా యూనివర్సిటీలో మల్టీ లెవల్ ఇన్వర్టర్స్ రీసెర్చ్ ల్యాబ్ స్థాపకుడు. ఆయన పరిశోధన రంగంసాంకేతికతలు, హైబ్రిడ్ పవర్ సిస్టమ్స్. ఆయన ఐదు పాఠ్యపుస్తకాలు రచించగా, ఐదు పేటెంట్లు, ఐదు స్పాన్సర్డ్ రీసెర్చ్ ప్రాజెక్టులు (ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్‌గా) నిర్వహించారు. 130కిపైగా పరిశోధనా పత్రాలు ప్రచురించారు. స్లోవేనియా, శ్రీలంక యూనివర్సిటీలతో అంతర్జాతీయ సహకార పరిశోధనలకు నాయకత్వం వహించారు.ప్రొఫెసర్ సతీష్ కుమార్‌కు తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు %-% 2014, ఎస్ఈఆర్‌బీ యంగ్ సైంటిస్ట్ అవార్డు లభించాయి. ఆయన సీనియర్ మెంబర్, ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ ఇండియా ఫెలో.ఈ ఫెలోషిప్‌తో ఉస్మానియా యూనివర్సిటీకి ఉన్న అకడమిక్, పరిశోధనా ఖ్యాతి మరింత పెరిగిందని అధికారులు తెలిపారు. యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మోలుగురం, ఇతర యూనివర్సిటీ అధికారులు, అధ్యాపకులు అవార్డు గ్రహీతలను అభినందిస్తూ, ఈ గౌరవం ఇంజినీరింగ్ కాలేజీలో జరుగుతున్న ఉన్నత స్థాయి పరిశోధనలకు నిదర్శనమని అన్నారు. ఈ ఫెలోషిప్‌లు భవిష్యత్ ఇంజినీర్లను శాస్త్రీయ ప్రతిభ సాధన దిశగా ప్రేరేపిస్తాయని పేర్కొన్నారు. తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లో వీరి ప్రవేశం కాలేజీని సాంకేతిక ఆవిష్కరణలకు కేంద్రంగా మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు.

# పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కాంగ్రెస్ శీతకన్ను

**పాలమూరు బిడ్డ"నని చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు**

**కేసీఆర్‌ను విమర్శించడమే కాదు, ముందు మిగిలిన పనులు పూర్తి చేయాలి.**

**-సబితా ఇంద్రారెడ్డి మరియు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో కీలక సమావేశం..**



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 : మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి మీర్పేట్ సామ యాదిరెడ్డి గార్డెన్ లో పాలమూరు%-%రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు అంశంపై ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల ముఖ్య నేతల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టుపై తొలిసారిగా రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించాం.పాలమూరు ప్రాజెక్టుపై కేసీఆర్ చెప్పిన వాస్తవాలను పక్కన పెట్టి కాంగ్రెస్ మంత్రులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశాం గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరు ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసింది.90 శాతం పనులు పూర్తయినా మిగిలిన 10 శాతం పనులను ఎందుకు పూర్తి చేయడం లేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. పాలమూరు ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం శీతకన్ను వేసి, కనీసం చర్చ కూడా చేయలేదు. "పాలమూరు బిడ్డ"నని చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు.తెలంగాణ రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం రెండు అతిపెద్ద ప్రాజెక్టులు ప్రారంభించింది ు కాళేశ్వరం, పాలమూరు.కాళేశ్వరం ప్రాజెక్టు కేసుల కారణంగా ఆలస్యం జరిగింది, లేకుంటే ఎప్పుడో పూర్తయ్యేది.అన్ని కేసులు కొట్టివేసిన తర్వాత 30 వేల కోట్ల రూపాయలతో కేసీఆర్ పాలమూరు పనులకు శంకుస్థాపన చేశారు 27 వేల కోట్లతో రిజర్వాయర్ల పనులు పూర్తయ్యాయి. ఇంకా రెండు కిలోమీటర్ల కాలువ తవ్వితే నీళ్లు వస్తాయని మాజీ మంత్రి హరీష్ రావు స్పష్టం చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదు.పాలమూరు ప్రాజెక్టు పూర్తైతే 7 నియోజకవర్గాలకు సాగునీరు అందేలా ప్రణాళిక రూపొందించాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు రూపాయి కూడా కేటాయించలేదు, తట్ట మట్టి కూడా తీయలేదు.45 టీఎంసీలు సరిపోతాయని మంత్రి ఉత్తమ్ ఎందుకు లేఖ రాశారో ప్రజలకు చెప్పాలి.గత 10 ఏళ్లలో కేసీఆర్ రైతులకు ఉచిత కరెంట్, ప్రాజెక్టులు, రిజర్వాయర్ల ద్వారా సాగునీరు అందించారు. కేసీఆర్‌ను విమర్శించడమే కాదు, ముందుగా మిగిలిన పనులు పూర్తి చేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయకుండా కూలిపోవాలని సీఎం రేవంత్ రెడ్డి చూస్తున్నారు. సీఎం తన సొంత నియోజకవర్గానికి మాత్రమే నీళ్లు తీసుకెళ్లాలని చూస్తున్నారా? మిగతా నియోజకవర్గాలకు నీళ్లు అవసరం లేదా అని ఘాటుగా స్పందించారు. ఇట్టి అంశంపై కెసిఆర్ అధ్యక్షతన మా కార్యచరణ కొనసాగుతుందని తెలిపారు.ఈ సమావేశంలోరంగారెడ్డి జిల్లా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్ , మహేష్ రెడ్డి , మెతుకు ఆనంద్ , పైలెట్ రోహిత్ రెడ్డి , ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి , సీనియర్ నాయకులు క్యామ మల్లేష్ , రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 24( వార్త మిర్రర్): నారాయణపురం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంని సందర్శించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి . ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలు విషయంపై డాక్టర్ సిబ్బందిని ఆరోగ్య కేంద్రంలో సమస్యలు అడిగి తెలుసుకుంది. ఎంతోమంది మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వైద్యం కోసం వస్తున్న తరుణంలో ఇలాంటి సమస్య లేకుండా చూసి నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. మంచినీటి సౌకర్యము, నీటి సరఫరా సక్రమంగా లేక పోవటం. మీటింగ్ హాల్ లేకపోవడం ఫర్నిచర్ కొరత ఉండటం మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉండటం వల్ల అన్ని గదులను పరిశీలించి పైన ఉన్న వాటర్ ట్యాంకులను పరిశీలన చేసి ట్యాంక్ లోకి నీళ్లను ఎక్కించి వైద్యులకు, ప్రజలకు మరుగుదొడ్ల సౌకర్యం అందుబాటులో తీసుకురావడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి వైద్యురాలు కు సిబ్బందికి హామీ ఇవ్వడం జరిగింది. మండల ప్రాంతంలో వివిధ గ్రామాల నుంచి తండాల నుంచి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్యము కల్పించి తేలుకాటు కుక్కకాటు పాము కాటు నివారణకు ఇంజక్షన్లు అందుబాటులో ఉంచే విధంగా వైద్యులు నిరంతరం ప్రజలకు సేవలు అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, కొండ నవీన్ గౌడ్, వార్డు మెంబర్ సూరపల్లి వెంకటేశం, పట్నం బాలకృష్ణ, బల్గూరి శివ, కాంగ్రెస్ నాయకులు గునిగంటి రాజు గౌడ్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేశం, ఎండి యూసఫ్ ఖాన్, ఈసం శివకుమార్, విడం సాయి కిషోర్,ప్రెస్ రిపోర్టర్ సింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మండల కేంద్రంలో డిపో ఏర్పాటు చేయాలి

**(తిగుళ్ళ శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి)**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 24

రాష్ట్ర రాజధాని 50 కిలోమీటర్ల దూరంలో ఉండి అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న చౌటుప్పల్ పట్టణం లో దాదాపు 7 మండలాల ప్రజల వ్యాపారాల కేంద్రంగా ఉంది 7 మండలాలైన చౌటుప్పల్ ,నారాయణపురం, గట్టుప్పల్ మునుగోడు, పోచంపల్లి ,వలిగొండ, చిట్యాల ,ప్రజలు విద్యార్థులు వేల సంఖ్యలో నిత్యం చౌటుప్పల్ కు అనేక అవసరాల నిమిత్తం రాకపోకలు నిర్వహిస్తున్నారు.కానీ ప్రజలకు రవాణా సౌకర్యం చాలా తక్కువగా ఉంది అధిక ఇబ్బందులకు గురైతున్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ పత్రిక ప్రకటన ద్వారా మాట్లాడుతూ ఉన్న బస్ స్టేషన్ ను, బస్ డిపోగా మార్చితే ప్రజలకు రవాణా ఇబ్బందులు తీరుతాయి డిపో ఏర్పాటుకు అవసరమయ్యే స్థలం కూడా చౌటుప్పల్ బస్ స్టేషన్ కు ఉంది. ఇప్పుడు ఆ స్థలం ప్రైవేట్ వాహనాలకు,. ప్రైవేట్ స్కూల్ బస్సులకు పార్కింగ్ స్థలంగా మారిపోయింది. గతంలో నార్కట్పల్లి డిపో ఉన్నప్పుడు ప్రజలకు బస్సు సౌకర్యం కొంత మెరుగుగా ఉండేది. కానీ ఇప్పుడు నార్కట్పల్లి డిపోను తీసివేయడంతో ఈ దగ్గర ప్రాంతంలో ఎక్కడ కూడా డిపో లేకపోవడంతో. గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు చౌటుప్పల్ కు 50 కిలోమీటర్ల దూరంలోనే డిపోలు ఉన్నాయి నల్లగొండ, యాదగిరిగుట్ట, దేవరకొండ ,డిపోలు ఇవి చాలా దూరంలో ఉండటం వలన బస్ సర్వీసులు లేవు. ఒక నలగొండ డిపో బస్సులు మాత్రమే వెళ్ళగా సర్వీసులను నడుపుతుంది. యాదగిరి గుట్ట డిపోగానే ,దేవరకొండ, డిపో గాని ఎలాంటి సర్వీసులు నడపడం లేదు.కావున డిపో వేయడానికి అన్ని విధాలుగా అవకాశం చౌటుప్పల్ బస్ స్టేషన్ ను బస్ డిపోగా చేయడం వలన 7 మండలాల ప్రజలకే కాకుండా అదనంగా ఇంకో మూడు మండలాల ప్రజలకు బస్సు రవాణా ఇబ్బందులు తొలగిపోతాయి. గతంలో చౌటుప్పల్ బస్సు స్టేషన్ చుట్టూ ప్రహరీ గోడ ఉండేది. ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులు వల్ల అవసరాల కోసం ఒకవైపు ప్రహరీ గోడను మొత్తం కూల్చి చదును చేసి దాన్ని పార్కింగ్ స్థలంగా వాడుకుంటున్నారు ఇది క్రమంగా అక్రమాలకు గురయ్యే అవకాశం ఉంది హైవే పక్కనే ఉన్న ఈ భూమి కోట్ల విలువ కలది కావున బస్సు డిపో ఏర్పాటు చేయడం వలన చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు రవాణా ఇబ్బందులు తొలగి పోవడమే కాకుండా కోట్ల విలువచేసే ఆర్టీసీ స్థలం భూమి వృధాగా కాకుండా కబ్జాలకు గురికాకుండా ప్రజా ప్రయోజనం లోకి వస్తుంది.



# సర్పంచ్, ఉప సర్పంచ్ లకు ఉమ్మడిగా చెక్ పవర్

**రద్దు వార్తలు అవాస్తవం - పార్టీలకు అతీతంగా పల్లెల అభివృద్ధి.**

**కాంగ్రెస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై బి ఆర్ ఎస్ నేతల అవాస్తవాలు: కే ఎల్ ఆర్**



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొం టూ... అవాస్తవాలు, సత్య దూరమైన ప్రకటనలు చేస్తు న్నారని బిఆర్ఎస్ నేతలపై లక్ష్మారెడ్డి మండిపడ్డారు. మహేశ్వరం నియోజకవర్గంలో గంగపుత్రులు, ముదిరాజులు, చేపల పెంపకంపై ఆధారపడ్డ కుటుంబాలకు చేయుతనివ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుందని అన్నారు.ప్రతీ ఇంటికి ఉచిత విద్యుత్, రేషన్ సన్నబియ్యం - కార్డులు, బస్సు ప్రయాణం, మహిళా రుణాలు, రైతు భరోసా, రుణమాఫీ, గ్యాస్ సిలిండర్, లక్షలాది మంది రోగులకు సీఎంఆర్ఎఫ్ , ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామని చెప్పారు ప్రజాపాలనలో సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తూనే.. రాష్ట్ర అభివృద్ధికి ఎక్కడా డోకా లేకుండా సాగునీటి ప్రాజెక్టులు, రోడ్ల విస్తరణ, ఫ్యూచర్ సిటి పనులు, విద్య - వైద్యం, ఉద్యోగ - ఉపాధికి పెద్ద పీట వేస్తున్నామని కిచ్చెన్న స్పష్టం చేశారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ చిలకరాజు చందన రాజు

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 24( వార్త మిర్రర్): నారాయణపురం మండలంలోనిసర్వేల్ గ్రామంలో మర్రిగూడెం ఎస్సీ కాలనీలో బోయ లచ్చయ్య మరణించిన విషయం తెలుసుకొని వెంటనే స్పందించి వారి కుటుంబానికి గ్రామ,సర్పంచ్ చిలకరాజు చందన రాజుచేతుల మీదుగా 5000/- ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సుక్క స్వామి, దేవాలయ చైర్మన్ సుర్వి యాదయ్య గౌడ్, మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ గుత్త శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాజా అంజయ్య, చెర్ల మహేష్, కట్టెల మహేష్, సుక్క నర్సింహ్మా, కట్టెల లింగస్వామి, పంది లింగస్వామి, వడ్డేపల్లి గణేష్, కొలను మల్లేష్, కట్టెల రామస్వామి, వడ్డేపల్లి రాజు ,పంది రాకేష్, కట్టెల ప్రకాష్, పంది రాకేష్ తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే పనులు ప్రారంభించిన సర్పంచ్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 24

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆకుల అంజయ్య గౌడ్ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని మంగళవారం నుండి ప్రారంభించారు. కరోనా సమయం లో నుండి గ్రామానికి బస్సు రావడం లేదు. అట్టి బస్సు తిరిగి ప్రారంభించాలని జగిత్యాల డిపో డిపో మేనేజర్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. బస్సు నడవటానికి అనుకూలకంగా రోడ్డు కు ఇరువైపుల చెట్లు, పొదలు బుధవారం రోజున జేసిపి సహాయంతో ఉపసర్పంచ్ చాంద్ పాషా, వార్డ్ మెంబర్లు, గ్రామ నాయకుల తో కలిసి తొలగించారు. సర్పంచ్ అంజయ్యగౌడ్ ఇచ్చిన మాట ప్రకారం హామీని నెరవేర్చేందుకు ఇలాంటి చర్యలు తీసుకోవడం వలన గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

**ప్రభుత్వం ఎంపీటీసీ, జడ్పీటీసీ పదవులను నామినేటెడ్ పోస్టులుగా మార్చాలి**

**డాక్టర్ దువ్వ నవీన్, ఆప్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి**



సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 24( వార్త మిర్రర్): ఎంపీటీసీ, జడ్పీటీసీ లకు రాజ్యాంగభద్ధంగా అంత గొప్ప పనులు ఉండవని,అంతేకాకుండా ఎలక్షన్స్ పేరుతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది అని ఆమ్ ఆద్మీ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ దువ్వ నవీన్ పత్రికా సమావేశంలో అభిప్రాయపడ్డారు.ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక క్యాబినెట్ సబ్ కమిటీ వేసి లోతైనా అధ్యయనం చేయాలని కోరారు.



# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 24

చౌటుప్పల పురపాలిక కేంద్రంలో ట్రినిటీ హై స్కూల్ కిడ్స్ జోన్లో ఈరోజు ముందస్తుగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రినిటీ స్కూల్ ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు.అనంతరం మంజుల మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులు క్రిస్మస్ వేషధారణ నాటికలు నృత్యాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు లోవకుమారి, పూజ, సుమలత,స్వరూప భార్గవి, మౌనిక,అరుణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..